ఆరోగ్య కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు
స్థానిక చాకలివీధి ప్రాంతంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్ల మలేరియా అధికారిణి హుస్సేనమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆమె ల్యాబ్‌లోని పలు రిజిస్టర్లు క్షుణంగా పరిశీలించారు. పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. విధిగా తప్పనిసరిగా క్షేత్ర స్థాయిలో రక్త పూతలను తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం అందచేయాలని ఆదేశించారు. కో ఆర్డినేటర్ తిరుపతయ్యగారు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సహాయకులు పెద్దయ్య , సచివాలయం ఆరోగ్య కార్యదర్శి నజీరా, పట్టణ మలేరియా సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

ఓ మట్టి గణపయ్య..నీ వెంట జనమయ్య..!

గణనాధునికీ ప్రతేడాది గిరాకీ పెరుగుతోంది.. మట్టి విగ్రహాల విషయంలో ప్రజల్లో చైతన్యం కనిపిస్తోంది..ఇళ్లలో పూజకు ఉపయోగించే విగ్రహాలు మట్టితో తయారీ చేస్తుండగా, వీధుల్లో పెట్టే విగ్రహాలు ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రచారం చేయాల్సిన స్థాయిలో చేయకపోవడంతో ప్రతేడాది వ్యాపారులు దీనికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. బొమ్మల తయారీ దారులు భారీగా ధరలు పెడుతున్నారు. పర్యావరణానికి పెద్ద ప్రమాదమని తెలిసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ వాడకం ద్వార అనేక ఇబ్బందులు వస్తాయని పర్యావరణ వేత్తలు పదే పదే హెచ్చరిస్తున్నా మారడం లేదు. మట్టి విగ్రహాల తయారీకి ప్రోత్సహించాల్సింది. గతంలో ఇదే వరవడి ఉండగా కేవలం వ్యాపారులు శ్రమ తగ్గించుకొని అచ్చులు పోసి, అందులో ప్లాస్టర్ ఆఫ్ నింపి భారీగా వ్యాపారాలు చేస్తున్నారు. దీనిని వ్యాపారం, వినోదం, ఉత్సాహం పేరుతో చూస్తున్నారే తప్ప ప్రమాదాన్ని పెద్దగా గుర్తించడం లేదని పర్యావరణ వేత్తలంటున్నారు.. ప్రభుత్వం మట్టి విగ్రహాలు తయారీని ప్రోత్సహించడంతోపాటు, చట్టం చేయాల్సిన అవసరం ఉంది.

- గృహాల్లో మట్టి విగ్రహాలు
- వీధుల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్
- విగ్రహాలకు ఉచిత విద్యుత్‌తో ఆనందం
- భారీగా పెరిగిన గిరాకీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి
వినాయక చవితి పెద్ద ఉత్సాహంలా మారింది. కుల, మతాలకతీతంగా యువత పెద్ద ఎత్తున ఈ పండుగ చేసుకుంటుంది. ప్రతి పట్టణం, వీధులు, గ్రామాలు, వాడల్లో విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామానికి ఒకటో, రెండో ఉండగా, ఇప్పుడు ప్రతి వీధికి ఒక విగ్రహంలా పరిస్థితి మారిపోయింది. ఒక్క నెల్లూరు నగరంలోనే ప్రతేడాది సుమారు 3 వేల విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాపితంగా మరో 3 వేల విగ్రహాలు సుమారుగా ఆరువేల విగ్రహాలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇది పెద్ద వ్యాపారంగాను మరిపోయింది. పూలు, పండ్లు, టపాకాయలు, ఇతర వస్తువులకు మంచి గిరాకీ పెరుగుతోంది. ఇదే సమయంలో చందాల పేరుతోనూ పెద్ద ఎత్తున దండకాలు చేస్తున్నారు. ఒకప్పుడు మట్టి విగ్రహాలు తయారీ చేసే వారు వ్యాపారులు, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కేవలం ఇళ్లల్లో ఉపయోగించే విగ్రహాలు మాత్రమే మట్టి వాడుతున్నారు. ఇటీవల కాలంలో భక్తుల్లో కొంత మార్పు కనిపించింది. పెద్ద విగ్రహాలను నెల్లూరు నగరంతోపాటు, హైదరాబాద్ నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో విగ్రహం రూ.2 నుంచి రూ. 5 లక్షల వరకు పలుకుతోంది. నగరంలోని మాగుంట లేవుట్ , కాపువీధి, అయ్యప్పగుడి, వేదాయపాథెం, నిప్పో సెంటర్, వెంకటరమణా సెంటర్, బాలాజీ నగర్‌తోపాటు అనేక సెంటర్లల్లో ఒకరిని మించి ఒకరు విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. ఐదు లక్షల నుంచి కోటి రూపాయాల వరకు ఒక్కో ప్రాంతంలో ఖర్చు చేస్తున్నారు. ప్రజల విశ్వాసాన్ని వ్యాపారులు బాగా ఉపయోగించుకుంటున్నారు. జిల్లా వ్యాపితంగా కొందరు వ్యాపారులు ఉత్తర ప్రదేశ్ , బీహార్, ప్రాంతాల నుండి కూలీలను తీసుకొచ్చి ఇక్కడ బొమ్మలు తయారీ చేయిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ఫారీస్‌తోనే అన్ని విగ్రహాలు చేస్తున్నారు. అచ్చులు తెచ్చి, అందులో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ మిశ్రమాన్ని పోస్తున్నారు. చూడడానికి విగ్రహాలు అందంగా ఉన్నప్పటికీ ఇవి పర్యావరణానికి ప్రమాదమని హెచ్చరిస్తున్నారు. నీటిలో కరగక పోవడం, నీటిలో ముంచినప్పుడు ఆ నీటిని తాగే పశువులు, వ్యక్తులు అనారోగ్యం పాలవడం వంటి ప్రమాదాలు జరుగుతాయని తెలుస్తోంది. ప్రభుత్వం మట్టి విగ్రహాల తయారీకి ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంది. వ్యాపారులను చైతన్య పరచడంతోపాటు, నిర్వాహకులను మట్టి విగ్రహాల తయారీకి ప్రోత్సహించాల్సి ఉంది. లేదంటే భావి తరాలకు ఈ విధానం నష్టం చేకూరుతుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సబ్ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి -ఉలవపాడు : మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన పలువురు రైతులు కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశికి వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు గ్రామానికి చెందిన దామచర్ల శ్రీనివాసులు, మందలపు వెంకటేశ్వర్లు, దామచర్ల చిన్న కొండయ్య, భూమి సర్వే నెంబరు 286 సంబంధించిన పంట భూముల లోని పంటను పంటను తెచ్చుకోవాలంటే దారి లేదంటూ కొందరు నిలిపి వేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ ను కోరారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి- కందుకూరు
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కందుకూరు పెద్ద బజారుకు చెందిన బోణాల చక్రవర్తి కుటుంబ సభ్యులు మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావుమాట్లాడారు. మహాత్మా గాంధీ విగ్రహ నిర్మాణ కర్త పబ్బిశెట్టి వరదరాజ, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోటా కిషోర్ బాబు, కాకుమాని ప్రవీణ్ కుమార్, తాత లక్ష్మీనారాయణ, ఇస్కాల మధు, శ్రీకాంత్,కొత్తూరు సుధాకర్, రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

విద్యుత్ సంస్కరణలను వ్యతిరేకిస్తూ

28న వామపక్షాల ఆధ్వర్యంలో 'ప్రతిజ్ఞ'

ప్రజాశక్తి -నెల్లూరు : గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యుత్ సంస్కరణలు,పెంచిన కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమంలో అమరులైన వారిని స్మరించుకుంటూ ఈ నెల 28న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. మంగళవారం స్థానిక బాలాజీనగర్‌లోని సిపిఎం కార్యాలయంలో వామపక్ష నాయకులతో సమావేశం జరిగింది. ఈసమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి అధ్యక్షత వహించారు. బషీరాబాగ్‌లో జరిగిన విద్యుత్ పోరాటంలో అమరులైన వారిని స్మరించుకుంటూ 28వ తేదీ స్థానిక విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సభ జరుగుతుందని వామపక్ష నాయకులు పేర్కొన్నారు.2000 సంవత్సరం ఆగస్టు 28న బషీరాబాగ్‌లో జరిగిన కాల్పుల్లో బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి అమరులైనారని, వారిని స్మరించుకుంటూ పెంచిన ట్రూ ఆఫ్ ఛార్జీలు సర్దుబాటు ఛార్జీలు,విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలని ,స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ విఆర్‌సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎస్‌యుసిఐ జిల్లా కార్యదర్శి బసవరాజు, సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు, మాదాల వెంకటేశ్వర్లు, మూలె వెంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

నెల్లూరు : జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు ఎటువంటి పరిస్థితుల్లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారదని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నియమనిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే అటువంటి వారిపై ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత హెచ్చరించారు. మంగళవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని డిఎంహెచ్‌ఓ ఛాంబర్‌లో "గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం" జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వైద్యుల రెఫెరల్ స్లిప్ లేకుండా ఎట్టి పరిస్థితులలోనూ స్కానింగ్ పరీక్షలు చేయకూడదన్నారు. ముఖ్యంగా ఆర్‌ఎంపి లు స్కానింగ్ పరీక్షలకు రెఫెరల్ చేయకూడదని ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంగిస్తే స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, ఆర్‌ఎంపి లపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అనాటమి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టరు స్వర్ణలతా రెడ్డి, పీడియాట్రీషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టరు షేక్ కరీముల్లా, డి ఐ ఓ డాక్టరు ఉమామహేశ్వరి, డిడి (ఐ అండ్ పి ఆర్) శివ శంకర్ రావు, డెమో కె కనకరత్నం, ఎన్ జి ఓఎస్ కవితరెడ్డి,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు

'ఎస్ఎస్ఆర్'పై కమిషనర్ సమీక్ష

హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నగర నియోజకవర్గం -117 పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సూచనలు స్వీకరిస్తున్నామని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులతో మంగళవారం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్టోరల్ రోల్ సవరణలపై చర్చలు జరిపేందుకు ఎన్నికల సంఘం చట్టపరమైన, జవాబు దారీతనానికి కట్టుబడి ఉందని వివరించారు. పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలను పరిష్కరించామనా్రు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నుంచి ధనంజయ్, సంజయ్ కుమార్, మల్లికార్జున రెడ్డి, టిడిపి నుంచి చాట్ల నరసింహారావు, అజయ్ రెడ్డి, సిపిఎం నుంచి కత్తి శ్రీనివాసులు, బిఎస్‌పి నుంచి సాయి రామ్ హాజరయ్యారు.

ట్రాన్స్‌ప్లాంట్ చికిత్సలు విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని మెడికవర్ కేన్సర్ ఇన్స్టి ట్యూట్‌లో 'మల్టిపుల్ మైలోమా' అను రక్త క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతున్న 57 ఏళ్ల వయస్సు కలిగిన రోగికి 'ఆటో లోగస్ స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంట్' (స్వంత మూల కణాల మార్పిడి) అను అధు నాతన విధానంలో చికిత్సలు విజయ వంతంగా నిర్వహించామని ఆంకాలజిస్టు డాక్టరు జి. రంగరామన్ పేర్కొన్నారు. మంగళవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ చికిత్స విధాన వివరాలను మీడియాకు వివరించారు. ఈ అత్యాధునిక వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ హెడ్ జి. రంజిత్ రెడ్డి, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ హెడ్ పవన్‌కోరారు.

మాట్లాడుతున్న వైద్యులు

వినాయక చవితి శుభాకాంక్షలు : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : వినాయక చవితి వేడుకలకు సన్నద్ధమవుతున్న వేళ కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తన నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జ్రలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని పండుగను జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

భక్తీ శ్రద్ధలతో జరుపుకోవాలి : బుర్రా
కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ వినయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.బుర్రా మాట్లాడుతూ ప్రజలు భక్తిశ్రద్ధలతో గణేష్ పూజలు చేసుకోవాలని ఆకాంక్షించారు. నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో భక్తులంతా తగిన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పాల్గొనాలని సూచించారు.

ర్యాలీని జయప్రదం చేయండి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు : విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 28న గుడ్లూరులో జరిగే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని స్థానిక సిపిఎం నాయకులు మద్దిశెట్టి జాలయ్య రామకష్ణయ్య కార్యదర్శులు కే వెంకయ్య జి మల్లికార్జున మంగళవారం కోరారు. 2000 సంవత్సరంలో హైదరా బాదులోని బషీర్ బాగ్ జరిగిన పోలీస్ కాల్పుల్లో ముగ్గురు సిపిఎం కార్యకర్తలు అమరులయ్యాలరని, వారి ఆశయ సాధనాల కోసం జరిగే ర్యాలీని విజయవంతం చేయాలని గుడ్లూరు మండలం సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు కోరారు.

ముందస్తు చవితి వేడుకలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని మేకునాపురం అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ అధికారులు కార్యకర్తలు మంగళవారం ముందస్తు వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మట్టి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ వినాయక చవితి పండుగ విశిష్టతను విద్యార్థులకు గ్రామస్తులకు వివరించారు. ఎంపిపి స్కూల్ టీచర్ రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు ఉన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

కందుకూరులో స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలోఓ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కషి చేస్తోందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.కందుకూరు పట్టణంలోని ఒకటో వార్డు ఏకలవ్య నగర్ లో మంగళవారం ఉదయం సబ్ కలెక్టర్ దామెర హిమ వంశీతో కలిసి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్మార్ట్ రేషన్ కార్డులను ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి సబ్ కలెక్టర్‌కి స్థానికులు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ ఇప్పటివరకు పుస్తక రూపంలో ఉన్న రేషన్ కార్డుల స్థానంలో ఆధునిక టెక్నాలజీతో కూడిన స్మార్ట్ కార్డులు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, తాసీల్దార్ లావణ్య, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కస్తూరెడ్డి, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, వార్డు అధ్యక్షుడు పొడపాటి మాధవ, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాసరావు, గడ్డం మాలకొండయ్య, ముచ్చు వేణు, పులి నాగరాజు, తిరుమలశెట్టి మధు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, బెజవాడ ప్రసాద్, రెబ్బవరపు మాల్యాద్రి, కల్లూరి శైలజ, చుండూరి శ్రీనివాసులు, షేక్ సలాం, వెంకటకష్ణ, టి బ్రహ్మయ్య ఉన్నారు.

ప్రజాశక్తి - సైదాపురం : స్థానిక విఆర్ఒ, సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక కూటమి నాయకులు మంగళవారం క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్డుల ద్వారా నిజమైన లబ్ధిదారుడు ప్రయో జనం పొందుతాడని సైదాపురం మండల టీడీపీ ఉపాధ్యక్షుడు వరిగొండ సురేంద్ర, తెలిపారు. బిజెపి జిల్లా కార్యదర్శి చాంద్ కాసీం, సైదాపురం పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున, ఉపాధ్యక్షుడు ప్రసాద్ ఉన్నారు.

గుడ్లూరు : ప్రభుత్వం నూతనంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ కార్డులు పంపిణీ గుడ్లూరు లో మంగళవారం ప్రారంభించారు. గుడ్లూరు లోని స్థానిక ఓడి య రాజుల పాలెం మిట్టపాలెం గుడ్లూరు పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ స్థానిక డీలర్లు టిడిపి నాయకులు పంపిణీ చేశారు.

వలేటివారిపాలెం : అధికారులు అనుమతులు లేకుండా విధులకు గైరాజరైన సర్వేయర్ సింగయ్య వేతనం నిలిపివేయాలని ఎంపిడిఒ నరేంద్ర దేవ్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఎంపిడిఒ నరేంద్ర దేవ్ ఆకస్మికం తనిఖీ చేశారు సిబ్బంది హాజరు పట్టిక మూమెంట్ రిజిస్టర్ న తనిఖీ చేశారు అధికారులు అనుమతులు లేకుండా సర్వేయర్ గైరాజరావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వేతనం నిలిపివేయాలని సూచించారు అనంతరం కారు దారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు సచివాలయ సిబ్బంది కార్డుదారులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెంలో..

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న కాకాణి

స్పీకర్‌పై చర్యలు తీసుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : అనకాపల్లి మండలంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ వ్యాఖ్యల ను నిరసిస్తూ వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు మంగళవారం వేదయపా లెంలోని 5వ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ కి ఫిర్యాదు చేశారు. కాకాని గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలో ఉంటూ సమాజ సేవకులైన పోలీసులపై ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను కించపరిచే విధంగా దుర్భాష లాడటం సిగ్గుచేటు అన్నారు.ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారుఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మదర్‌థెరిస్సాకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ఫైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు రహీం మాట్లాడుతూ భారతరత్న మదర్ థెరిస్సా ప్రపంచ కారుణ్యమూర్తి అని కొనియాడారు. ముస్లిం వెల్ఫేర్ అధ్యక్షులు కరీముల్లా ,నయీమ్ ,రసూల్ ,బషీర్, మనోజ్, బాబు పాల్గొన్నారు.

టిడిపి నేతలతో మంత్రి సమాలోచన

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి
రాష్ట రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అందించిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. మంత్రితో పాటు నెల్లూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్ష ఎన్నికకు సంబంధించి త్రిసభ్య కమిటీలో సభ్యులైన చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని, రాష్ట ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ డూండి రాకేష్ గార్లు వేమిరెడ్డి దంపతులను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మంత్రి నారాయణ, ఎంఎల్‌సి బీదా రవిచంద్ర, ఎమ్మెల్యేలు ఇంటూరు నాగేశ్వర రావు, కాకర్ల సురేష్‌లు చర్చించుకున్నారు. ఈ భేటీలో రాష్ట వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ అబ్దుల్ అజీజ్, రాష్ట పర్యావరణ కార్పొరేషన్ ఛైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ ఛైర్మెన్ జెడ్ శివప్రసాద్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. వివిధ అంశాలపై టిడిపి నేతలతో మంత్రి అలగాని సమాలోచన చేశారు. పార్టీ అధ్యక్షుని ఎన్నిక విషయమై ఆపార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో కలిసి మాట్లాడారు.

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

అన్వర్ బాషాకు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, నెల్లూరు కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) గా నియామకం పొందిన యువ న్యాయవాది షేక్ అన్వర్ బాషాను రూడ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ , కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. మంగళవారం నగరంలోని బార్కస్ సెంటర్ సమీపంలోని లాయర్ కార్యాలయంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంపి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడారు. విశ్రాంత ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి. హెచ్.పి జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, నంద్యాల మాలిని, ఏవి.రాఘవులు, బి.శంకర్రావు తదితరులు ఉన్నారు

అన్వర్ భాషాను సన్మానిస్తున్న దృశ్యం

టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు అధిష్టానం కచ్చితంగా న్యాయం చేస్తుంది.టిడిపి రాష్ట్ర నేతలు తెలిపారు. మంగళవారం జిల్లా టిడిపి కార్యాలయంలో జరిగిన నెల్లూరు పార్లమెంటరీ విస్తృత స్థాయి సమావేశం లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్య ప్రసాద్,జిల్లా మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా సహచర శాసనసభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న , పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్టు

ఉలవపాడు : మండల పరిధిలోని సుబ్బరాయుడు సత్రం గ్రామం వెళ్లే దారిలో బహిరంగ ప్రదేశం లో అర్ధరాత్రి పేకాటాడుతున్న నలుగురిని ఉలవపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 2200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ అంకమ్మ తెలిపారు. అసాంఘి కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు ఉంటాయన్నారు.

'ఉల్లాస్'పై దృష్టి సారించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆత్మకూరు ఎంపిడిఒ పి.రఫీఖాన్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉల్లాస్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రఫీఖాన్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద ఆత్మకూరు గ్రామీణ మండలంలో గుర్తించబడిన 900మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కోసం 80మంది వాలంటీర్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయము ఆత్మకూరులో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ చలపతి, వయోజన జిల్లా విద్యాశాఖ నుంచి రవికుమార్, వెలుగు ఎపిఎం కె.హరి పాల్గొని టీచర్లకు శిక్షణ ఇచ్చారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి పంచాయతీకి చెందిన షేక్.అజార్ భాషా ఇటీవల ఆరోగ్యం బాగాలేక చెన్నై విజయ హాస్పిటల్లో మరణించారు. వారి భార్య షేక్ ఫర్జానాకు మూడు లక్షల నాలుగు వేల ఏడువందల రూపాయలు, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ కావలి శాసనసభ్యులు దగ్గుమాటి కావ్య కృష్ణారెడ్డి మంగళవారం కోవూరుపల్లి టిడిపి సీనియర్ నాయకులు, 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇందుపూరు రామ మోహన్ రెడ్డి, నాటకారి శీనయ్య, నాటకారి రంగయ్య, నాటకారి భాస్కర్లు వారికి అందజేశారు.

పాఠశాలల్లో తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను జిల్లా ఉర్దూ పాఠశాలలు ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. సింగనపల్లి, కదిరినేని పల్లి ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నాయని, సిలబస్ సకాలంలో పూర్తి చేశారన్నారు. విద్యార్థులను డ్రాప్ ఔట్ లేకుండా చూడాలని, ఎఫ్ఎ-1 మార్కులను వెంటనే ఆన్‌లైన్ సబ్మిట్ చేయాలని కోరారు. పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్, అసైన్మెంట్ బుక్‌లెట్స్‌ను పరిశీలించారు. అనంతరం కంప సముద్రం ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనవెంట ఎంఇఒలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

30న మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-మర్రిపాడు : విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ నిమిత్తం సమగ్ర శిక్ష, నెల్లూరు వారి ఆధ్వర్యంలో 30న ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆత్మకూరులో మెడికల్ క్యాంప్ నిర్వహించబడుతుందని ఎంఇఒలు తిరుపతయ్య, ధనలక్ష్మి తెలిపారు. ఈ క్యాంపుకు 6 నుంచి 17 సంవత్సరాలలోపు దివ్యాంగ విద్యార్థులు అర్హులని, బిఇ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉపకరణాలను సిఫారసు చేస్తారని తెలిపారు. దివ్యాంగ విద్యార్థులు 3పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, సదరన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, యూడిఐడి గుర్తింపు కార్డు తీసుకొని క్యాంపుకు హాజరు కావాలన్నారు. శిబిరంలో గుర్తించిన విద్యార్థులకు అలింకో సంస్థ ద్వారా వినికిడి యంత్రం, వీల్ చైర్, సీపీ చైర్, రొటేటర్స్, ఎంఆర్ కిట్, బ్రెయిలీ కిట్ మొదలైన ఉపకరణాలు త్వరలో అందజేయబడతాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎరువుల దుకాణంలో పరిశీలన

ప్రజాశక్తి-సంగం : సంగంలో ఎరువుల దుకాణాన్ని ఎడి దేవసేన వ్యవసాయ అధికారి సెంటర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో యూరియా నిలవ పెట్టుకోవాలని బిల్లులు సక్రంగా వేయాలని స్టాక్ ఉన్నట్లుగా చర్యలు చేపట్టాలని డీలర్లతో చర్చించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తనిఖీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎరువులు నెలవం ఉండేటట్లుగా బిల్లులను వేయాలన్నారు. రైతుకి ఎరువులు లేదని చెప్పకూడదని వారు తెలిపారు. నకిలీ పురుగుమందులు విక్రయిస్తే తగుచర్యలు చేపడతానని పేర్కొన్నారు.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దగదర్తి : లారీ ఢీకొనడంతో దగదర్తికి చెందిన యాకసరి సుబ్రహ్మణ్యం (55) మృతి చెందిన ఈ ఘటన మండలంలోని కేకుగుంట పంచాయతీకి చెందిన సున్నపుబట్టి దగ్గర ఉన్న మణికంఠ డాబా దగ్గర చోటు చేసుకుంది. దగదర్తి ఎస్ఐ జంపాని కుమార్ కథనం మేరకు.. రాత్రివేళలో డాబాలో నైట్ వాచ్‌మెన్‌గా సుబ్రహ్మణ్యం పనిచేస్తున్నాడన్నారు. ఈ క్రమంలో పార్కింగ్‌కి వచ్చిన లారీని పార్కింగ్‌లో నిలుపుదల చేసి తెల్లవారుజామున లారీని డ్రైవర్ బయలుదేరడానికి లారీ తీస్తుండగా ముందు నిలబడి ఉన్న వ్యక్తిని డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా గుద్ది వేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించామన్నారు. దానిపై కేసు దర్యాప్తు చేపడుతున్నామన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : ఇటీవల ముసునూరు దగ్గర రామాలయంలో అర్చకులుగా పనిచేస్తున్న బాబురావుకి యాక్సిడెంట్ అయ్యి, కందుకూరు హాస్పిటల్‌లో చేరారు. అయితే పెద్దమనసుతో డాక్టర్ రామస్వామి వారి కాలికి ఫ్యాక్చర్ అవగా ఉచితంగా ఆపరేషన్ చేసి, మందులు కూడా ఇచ్చి, వారి దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు. బాలకృష్ణారెడ్డి నగర్ సాయిబాబా గుడి వెనక అద్దె ఇంట్లో ఉంటున్న బాబు రావుకి బ్రాహ్మణ మహాసంఘం కావలి తరఫున మంగళవారం పి.వి.ఎస్. ప్రసాద్ (ప్రెసిడెంట్), తేలికేపల్లి రమేష్ (ప్రాంతీయ కార్యదర్శి), పాతూరు, ఎ వి చలపతిరావు (ప్రాంతీయ కార్యదర్శి) వెంగళరావు నగర్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, వారి వైద్య ఖర్చులకు ఇతర ఖర్చులకు గానూ రూ.29వేల నగదుగా సాయంత్రం ఐదు గంటలకు వితరణంగా అందజేశారు.

మట్టి గణపతులను పూజిద్దాం..

ప్రజాశక్తి-కావలి : ప్రతిఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని, వినాయక చవితి ప్రకృతికి ప్రతిరూపమని, వినాయక చవితికి ఉపయోగించే పత్రి కూడా ప్రకృతికి ప్రతిరూపమని సొసైటీ ఫర్ సోషల్ చేంజ్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి పేర్కొన్నారు. వివిధ రకాల కెమికల్స్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కారణంగా వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో చేసిన వినాయకుడిని నిమజ్జనం చేస్తే నీళ్ళు పూర్తిగా కలుషితమైపోతాయని, అదే మట్టి వినయాకుడితో అయితే కాలుష్యం అనే ప్రశ్నే ఉండదన్నారు. అందువల్ల మట్టి వినాయకుడిని పూజించడం మనకి మంచిదని, పర్యావరణానికి మంచిదని, మట్టి గణపతులను నిమజ్జనం చేయటానికి నదులు, కాలువలు అందుబాటులో లేకుంటే పిల్ల కాలువల్లో అయినా నిమజ్జనం చేయవచ్చన్నారు. అవి కూడా అందుబాటులో లేని నగరవాసులు శుభ్రం చేసిన బక్కెట్ నీళ్ళలో మట్టి విగ్రహాన్ని నిమజ్జనం చేయవచ్చని, ఆ మట్టి నీళ్లను చెట్లకు వేసుకోవచ్చని తెలిపారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి-దుత్తలూరు : గణేష్ చతుర్థి ఉత్సవాలను ప్రతిఒక్కరూ కూడా నిబంధలకు లోబడి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దుత్తలూరు ఎస్ఐ పి.ఆదిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వీలైనంత వరకు మట్టి గణేష్ ప్రతిమలను ప్రతిష్టించాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.

పల్లెల్లో చవితి సందడి..

ప్రజాశక్తి-జలదంకి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటుకు అవసరమైన పందిళ్ల ఏర్పాట్లతో పల్లెల్లో చవితి సందడి మొదలైంది. మండలంలోని 17పంచాయతీల పరిధిలోని ప్రధాన, మజారా గ్రామాలతో పాటు వాడవాడల్లోనూ చవితి ఉత్సవాల నిర్వహణలో గ్రామంలోని యువత తలమునకలై ఉన్నారు. బయట ప్రాంతాల్లో చదువు,ఉద్యోగ నిర్వహణలో ఉన్న యువకులంతా గ్రామాలకు చేరుకోవడంతో మంగళవారం నుంచే చవితి సందడి గ్రామాలను చుట్టేసింది.

ప్రజాశక్తి-సంగం : సంగంలో వినాయక చవితి సందడి మొదలైంది. నేటి నుండి వినాయక చవితి ఉత్సవాల ప్రారంభం కానుండడంతో వీధి వీధిన యువకులు వినాయక విగ్రహాలు ఏర్పాటుకు మండపాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. మండపాలను అత్యంత సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. బస్టాండ్ సెంటర్లో వినాయక విగ్రహాలను, పూజా సామాగ్రిని విక్రయిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు విగ్రహ తయారీ కేంద్రం వద్దకు చేరుకొని ఉత్సవాల కోసం విగ్రహాలను తరలిస్తున్నారు. పెద్దఎత్తున ట్రాక్టర్లు, లారీలు, ఆటోలలో విగ్రహాలను తరలిస్తున్నారు. దాంతో సంగంలో పండగ వాతావరణం నెలకొంది.

కాకాణికి ఎంఎల్ఎ హెచ్చరికలు

మాట్లాడుతున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రశాంతంగా ఉంటే కావలి నియోజకవర్గంలో చిచ్చుపెడితే సహించేది లేదని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు తీసుకొని బ్లూ మెటల్ క్వారీని నడుపుతున్నట్లు కావలి ఎంఎల్ఎ స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరులోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ 2007లోనే ప్రభుత్వ అనుమతులతో తాను క్వారీ ఏర్పాటు చేశానని తెలిపారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా ఎవరూ అభ్యంతరం చెప్పలేదు కానీ 2023లో తాను టిడిపి అభ్యర్థిని అవుతానని తెలిసిన రోజునే, ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్వారీపై దాడులు చేశారన్నారు. చట్టవిరుద్ధంగా రూ.143 కోట్లు పెనాల్టీ విధించారని తెలిపారు. తాను హైకోర్టు తలుపులు తట్టగానే ప్రభుత్వం తలదించుకుందని, క్లీన్‌చిట్ ఇచ్చింది కూడా వైసిపి ప్రభుత్వమే అని ఎంఎల్ఎ గుర్తుచేశారు. ప్రతిపక్షం నిర్మాణాత్మకంగా విమర్శలు చేయకుండా, వ్యక్తిగత స్థాయికి దిగజారిందని మండిపడ్డారు. మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ రామరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గత కొన్ని రోజులుగా కావలిలో అవాస్తవ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రజాసేవ కంటే వ్యాపారాలకు, వ్యక్తిగత లాభాలకు ప్రాధాన్యం ఇచ్చారన్నారు. ఆయన కళ్యాణ మండపం, ఇల్లు, ఇంజనీరింగ్ కాలేజీ, స్కూలు అన్నీ ఆక్రమణలతో నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నారన్నారు. డ్రోన్‌ల సహాయంతో క్వారీలో తన ఆచూకీ కనిపెట్టాలని చూశారని, రౌడీషీటర్లతో నిరంతరం బెంగళూరు నుండి మాజీ ఎంఎల్ఎ పర్యవేక్షిస్తూ ఉన్నాడని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా ఎంఎల్ఎగా ఉన్న ప్రతాప్ రెడ్డి కావలిని గంజాయికి కేంద్రంగా మార్చారని, తన అనుచరులు చందు, చైతన్య, ప్రసన్నల ద్వారా గంజాయిని అమ్మించారని తెలిపారు. 83రోజులు జైల్లో ఉన్న కాకాణి కావలికి వచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు. కాకాణి నిజాయితీగల నాయకుడివైతే ముందుగా రామిరెడ్డి భూములు, కళాశాలలు, ఆక్రమణలను ప్రజల ముందుంచాలని, ఆ తర్వాత తన క్వారీకి రావాలని, తాను రికార్డులు చూపించడానికి సిద్ధంగా ఉన్నానని, తప్పు చేస్తే ప్రజల కాళ్లకు తలవంచి క్షమాపణలు అడుగుతానని తెలిపారు. మీరు చేసిన అక్రమాల జాబితా కావలి ప్రజలందరికీ తెలుసునని, కావలిలో శాంతిని భంగం చేసే హక్కుఎవరికీ లేదని హెచ్చరించారు. కావలిలో రూ.70 కోట్ల మనీస్కామ్ జరిగిందని, మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డికి దాంతో సంబంధం ఉందన్నారు. రూ.3కోట్ల ఎన్నికల నిధులు సుభాని నుండి మాజీ ఎంఎల్ఎ తీసుకోవడం జరిగిందన్నారు. సుభాని బ్యాంక్ అకౌంట్లు, ఆస్తులు సీజ్ చేయడం జరిగిందని, త్వరలోనే అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. కావలి ప్రజల అభ్యున్నతి కోసం తాను త్రికరణ శుద్ధిగా శ్రమిస్తున్నా నని, ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. టిడిపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో కావలి నియోజకవర్గం అభివృద్ధి సాధన దిశగా అడుగులు వేస్తుందన్నారు. ప్రతిపక్షాలు కావలిలో కక్షలు, వర్గాలు రేపడానికి ప్రయత్నిస్తున్నా, ప్రజలు నమ్మడం లేదని ఎంఎల్ఎ తెలిపారు. తనను నమ్మి గెలిపించిన కావలి ఓటర్లందరికీ కృతజ్ఞతలన్నారు. గెలిచి ఏడాది మూడునెలలు పూర్తయ్యాయని, ఈ కాలంలో తన శరీరాన్ని, జీవితాన్ని, వ్యాపారాన్ని, కుటుంబాన్ని పక్కన పెట్టి ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నానని ఆయన అన్నారు. కావలి ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, బీద గిరిధర్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, అల్లం హనుమంతరావు, బండి శ్రీనివాసులు రెడ్డి, పలగాటి శ్రీనివాసులరెడ్డి, ఆవుల రామకృష్ణ, జ్యోతి బాబురావు, మాలేపాటి నాగేశ్వరరావు, కొండూరు పాలిసెట్టి, పొట్లూరు శ్రీనివాసులు, మహాజన సైన్యం సురేంద్ర, తిరువీధి ప్రసాద్, మొగిలి కల్లయ్య, ఏగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, ఉప్పుటూరి బాలగురుస్వామి, గంగినేని వెంకటేశ్వర్లు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి వేణుగోపాల్

పోలీసుల అనుమతితో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పోలీస్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఆత్మకూరు డిఎస్‌పి కె..వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఆత్మకూరు ఇన్‌ఛార్జ్ సిఐ వేమారెడ్డి ఆత్మకూరు ఎస్ఐ జిలానీలతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆత్మకూరు డివిజన్ ప్రాంత ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు అనుమతి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో విగ్రహ ఏర్పాటు వివరాలు తెలిపి సంబంధిత పోలీస్‌స్టేషన్ ద్వారా అనుమతులు పొంది భక్తి పారవశ్యంగా పవిత్రంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 651 విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో మద్యం సేవించడం డీజే చిందులు అశ్లీల నృత్యాల ఇతర గొడవలు జరగకుండా చూసుకోవాలని విద్యుత్ ప్రమాదాల నివారణ కోసం వినాయక విగ్రహ కమిటీ ఏర్పాటు చేసుకొని భక్తితో పండగ నిర్వహించుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి. కె.వేణుగోపాల్ తెలిపారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన మండపాల వద్ద అగ్ని ప్రమాదాలకు ఇతర విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పవిత్ర వాతావరణంలో పండగను నిర్వహించుకోవాలని సూచించారు.

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ చతుర్థి ఉత్సవాలను నిబంధనలకు లోబడి ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మండల టిడిపి సీనియర్ నాయకులు, 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జి ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకునే గణేశ ఉత్సవాల కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. మండలంలోని కోవూరుపల్లి అంబేద్కర్ కాలనీ, ఎస్‌టి కాలనీ, హరిజనవాడ యువకుల కోరిక మేరకు తనవంతుగా రూ.40వేలు విలువైన మూడు వినాయక విగ్రహాలను కాలనీల వాసులకు అందజేసినట్లు తెలిపారు. వినాయక చవితి పండుగ మొదలుకొని గణేశ నిమజ్జనం వరకు కాలనీల ప్రజలంతా సమైక్యంగా ఉండి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. ప్రధానంగా నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణతో చర్యలు తీసుకోవాలని వినాయక విగ్రహ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. వినాయక విగ్రహాలను అందజేసిన ఇందుపూరు రామ్మోహన్ రెడ్డికి కోవూరుపల్లి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనతో కోవూరుపల్లి టిడిపి నాయకులు రంగయ్య, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

గంధ మహోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్ అమ్మాజాన్ (దొరసానమ్మ) 252వ గంధ మహోత్సవాన్ని పురస్కరించుకొని, ముందుగా ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా సందల్ మాలి మంగళవారం నిర్వహిస్తున్నామని దర్గా ఇఒ షేక్ మహ్మద్‌హుస్సేన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సందల్మాలి కార్యక్రమంలో మహిళా భక్తులకు దర్గా లోపలికి ఖాజానాయబ్ రసూల్, అమ్మాజాన్ దర్శనార్థం రాత్రి 12గంటల సమయం నుంచి లోపల అనుమతి ఇస్తారని, ఇందు కోసం భక్తుల తాకిడిని దృష్టిలో ఉంచుకొని, ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న ముత్యాల గురునాథం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు తాము పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాధం పేర్కొన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాల్లో రైతులు రెండో పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రాంతాల్లో వరి కోతలు మొదలైనవి. కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యాం పుట్టికి 20వేల 136 రూపాయలు మద్దతు ధర ప్రకటించారు. మిల్లర్లు రైతుల నుంచి 15 నుండి 16 వేల రూపాయలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో వరి కోతలు ముమ్మరంగా కొనుగోలు వచ్చేటప్పుడు మిల్లర్లు ఇంకా తగ్గించి కొనుగోలు చేసే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంట గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల నుండి కొనుగోలు కేంద్రాలతో ధాన్యం కొనుగోలు చేయడం వల్ల రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కోవూరు నియోజకవర్గంలో వరి కోతలు మొదలైనవన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకుని నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించాలన్నారు. మండల కార్యదర్శి విస్సా మునుస్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుంటే మిల్లర్లు రైతుల నుండి 5000 రూపాయలు తగ్గించుకొనే ప్రమాదం ఉందన్నారు. దీని వల్ల కౌలు రైతు నిండా మునిగిపోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. ఎకరానికి మూడు పుట్లు పండుతాయన్నారు. మిల్లర్లు కి అమ్మడు వలన సుమారు పదిహేను వేల రూపాయలు ఒక కారుకి నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రాల్లో, గ్రామ సచివాలయం వద్ద ఈ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. జిల్లా నాయకులు గరికపాటి సురేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా మిల్లర్లు, రైతులతో కలిపి సమావేశం ఏర్పాటు చేసి రైతుల నుండి కొనుగోలు చేయిస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఈనెల 29న కలెక్టరేట్ ఎదుట జరిగే కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరిశి బోయిన లక్ష్మయ్య, కైతాపల్లి మౌలయ్య, నన్నం మాధవయ్య, షేక్ జానీబాషా, చల్లకొలుసు మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు

ప్రజాశక్తి-కావలి

కావలి ప్రజావైద్యశాలలో ప్రముఖ వైద్యనిపుణులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు పర్యవేక్షణ లోవివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, షేక్.బాషా, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల ఆధ్వర్యంలో మంగళవారం విశ్వమాత మదర్ థెరిస్సా 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరిస్సా చిత్రపటానికి పుష్పమాలను సమర్పించి, ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో రత్నమ్మ ఫౌండేషన్ ఎం.వి.ఎస్. ప్రసాద రావు, మీకోసం సేవా సంస్థ రాయపాటి దిలీప్ కుమార్, వాయిస్ అఫ్ ముస్లీమ్ మైనారిటీ, మొఘల్ సలీమ్ బేగ్, హ్యాపీ సేవా సంస్థ సయ్యద్ ఘని బాషా, సంయుక్త సేవా సంస్థ జి. సురేంద్ర,అపద్బాంధవ సేవా ట్రస్ట్ డాక్టర్ దామా మధుసూధన రావు, టైమ్ టు హెల్ప్ నందిపాటి రమేష్, జాగో షేక్.జమీర్, లోక్‌సత్తా, ఎం.మాలకొండారెడ్డి, షేక్.రఫీ అహమ్మద్ ఎంపిజె, దివ్యాంగుల నేస్తం టీసీ. మాల్యాద్రి, విశ్రాంత హెడ్మాస్టారు అజిత్ బాబు, సామాజిక కార్యకర్తలు సయ్యద్ మహబూబ్ బాషా, ప్రభాకర్, విజయ్ దేవరకొండ, పి ఆర్ఒ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు

కార్డుదారులకు నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత ఉండేందుకు అవకతవకలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం విరువూరు గ్రామంలోని 9, 10 చౌక దుకాణంకి సంబంధించి టిడిపి నాయకులు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ కార్డులలో బయోమెట్రిక్ డేటా, క్యూఆర్ కోడ్ వంటి ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : సోమశిల గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్మార్ట్ రైస్‌కార్డు పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షులు మెట్టుకూరి కృష్ణారెడ్డి సూచనల మేరకు సోమశిల గ్రామ సచివాలయంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ముక్కు పుల్లయ్య గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి యోగు పెంచలయ్య రైస్ కార్డులు పంపిణీ చేశారు. అంబేద్కర్ భవనం ప్రహరీ నిర్మాణం ప్రధాన ద్వారం గేటు మరమ్మతుల కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల ఐటిడిపి అధ్యక్షులు పొంగూరు మురళీకృష్ణ, మండల టిఎన్‌టియుసి పోకల శ్రీనివాసులరెడ్డి, గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గువ్వల పెంచలయ్య, కొప్పాల నరసింహులు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఉదయగిరి శ్రీకాంత్, వెంకటరమణ, యాట సుబ్బారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వినాయక చవితిలో రాజకీయాలా..

ప్రజాశక్తి-జలదంకి : తిమ్మసముద్రం గ్రామంలో ప్రతి సంవత్సరం పార్టీలకు అతీతంగా వినాయక చవితిని యువత జరుపుకోవడం ఆనవాయితీ. ఈ సంవత్సరం అధికార పార్టీ నేతల రాకతో పరిస్థితి పోలీసుల వరకు వచ్చింది. సాక్షాత్తు సిఐ వెంకటనారాయణ పరిస్థితిని చక్క దిద్దేందుకు తిమ్మసముద్రం గ్రామానికి రావాల్సి వచ్చింది. అయినా కూడా పాత కమిటీ వాళ్ల విగ్రహం కూడా మాకొద్దు మీరు ఆ విగ్రహాన్ని ఎక్కడికైనా తీసుకెళ్లండి అంటూ పోలీసులకు చెప్పి వెళ్లిపోయారు. వివరాల్లోకి వెళితే.. 20 రోజులుగా గ్రామ యువత పార్టీలకు అతీతంగా వినాయక చవితి చందాలను దండారు. ఈ క్రమంలోనే పోలీసుల అనుమతి కోసం ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఎప్పుడు తాము విగ్రహాన్ని పెట్టుకునే దేవాలయం వద్ద స్థలాన్ని ఇవ్వాలంటూ జలదంకి ఎస్ఐను అభ్యర్థించారు. ఈ సంవత్సరమే మొదలుపెట్టిన టిడిపి నేతలు ఆ స్థలం తమకు కావాలంటూ పట్టుబట్టారు. ఈ క్రమంలో జలదంకి ఎస్ఐ లతీఫున్నిసా రెండు రోజులుగా ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదిరిచ్చేందుకు కృషి చేశారు. అయినా కూడా సయోధ్య కుదరకపోవడంతో సోమవారం సిఐ వెంకటనారాయణ తిమ్మసముద్రం గ్రామానికి వచ్చి ఇరు వర్గాల వారిని పిలిచి మాట్లాడారు. మూడున్నర గంటలసేపు చర్చలు జరిగిన సమస్య ఒక కొలిక్కి రాలేదు. అంతలోనే కొందరు మహిళలు వచ్చి తమను ఇక్కడ ఎంఎల్ఎ వినాయక విగ్రహాన్ని పెట్టుకొని వినాయక చవితి జరుపుకోమన్నారని అందరి దృష్టికి తీసుకొచ్చారు. అలా అయితే తమకెందుకంటూ సర్పంచ్ రవి ప్రసాద్‌నాయుడు, పాత కమిటీ యువత విగ్రహం కూడా మాకొద్దు, మీరే తీసుకెళ్లండి అంటూ పోలీసులకు విజ్ఞప్తి చేసి అక్కడ నుంచి వెళ్లిపోయారు. దాంతో టిడిపి నేతలు ఆ స్థలంలో వినాయక విగ్రహ ఏర్పాట్లకు నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీని తుంగలో తొక్కారని, వినాయక చవితికి కూడా రాజకీయాలు వచ్చాయంటూ పేర్కొన్నారు.

'నలంద'లో వినాయక చతుర్థి వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లో ఉన్న నలంద వరల్డ్ స్కూల్‌లో వినాయక చతుర్థి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, మట్టితో తయారుచేసిన వినాయకునికి విశేష పూజలు చేయడం జరిగింది. అన్ని రకాల పిండి వంటలతో, మహా నైవేద్యం సమర్పించారు. ఈ వేడుకలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నలంద వరల్డ్ స్కూల్ కరస్పాండెంట్ ఫహీమ్ మాట్లాడుతూ వినాయక చతుర్థి అనే పండుగ చారిత్రాత్మక ప్రత్యేకత కలిగినదని వర్షాకాలంలో వచ్చే వర్షపు నీరు అనుగుణంగా చెరువులో వచ్చే మట్టితో వినాయక ప్రతిమలను చేసి అనేక రకాల ఔషధ గుణాలు న్న పత్రాలతో పూలతో పండ్లతో పూజలు చేయడం ద్వారా మన మందరం ఆరోగ్యాన్ని ఆనందాన్ని పెంపొందించుకోగలమని తెలియ జేశారు ఇందులో భాగంగానే నలంద వరల్డ్ స్కూల్ ప్రిన్సిపల్ ఫరీదా మాట్లాడుతూ విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుని పూజించడం ద్వారా మనము అనేక ఆటంకాలు నుండి తప్పించబడి, సర్వసుఖాలను పొందుతామని తెలియజేశారు. విద్యార్థులు ఈ సందర్భంగా మట్టి ప్రతిమలతోనే పూజ చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తల్లిదండ్రులు జయప్రదం చేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TIRUPATI DISTRICT AT TIRUPATI
ARC.NO. 81/2025

Sri Mahalakshmi Chit Fund Andhra Private Limited, Tirupati ...Disputant
V/s
Kambham Deepthi & others ...Opponents

NOTICE TO OPPONENT NO.5

Gunturu Promod Pavan Kumar s/o. G. Lakshmaiah, Hindu, aged about 36 years, IT Analyst, TCS Limited, Digital Zone-79, IT High Way, Karapakkam, Chennai-600097, D.No. 26-2-3379-1-B1, Bhavana Homes, Chaitanyapuri colony, Vedayapalem, Nellore Town.

Please take notice the above case filed by the petitioner against the respondent for obtaining succession certificate. You are hereby summoned to appear before the above Hon'ble court either in person or through an Advocate duly instructed on 30-08-2025 at 10-30 a.m., failing which the matter will be heard and decided exparte.

K.B. NAGARAJA
Advocate, Tirupati

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR TIRUPATI DISTRICT AT TIRUPATI
ARC.NO. 79/2025

Sri Mahalakshmi Chit Fund Andhra Private Limited, Tirupati ...Disputant
V/s
Vaka Prasad & others ...Opponents

NOTICE TO OPPONENT NO.2

K. Yedukondalu, S/o. K. Venkateswarlu, Hindu, aged about 41 years, residing at D.No. 1-3-325, 1st Line, Ramachandra Nagar, Nawabpet, Nellore-524002. Working as Sales Development Manager, ABBOTT Health care Private Limited, D.No. 1-3-325, 1st Line, Ramachandra Nagar, Nawabpet, Nellore-524002.

Please take notice the above case filed by the petitioner against the respondent. for obtaining succession certificate. You are hereby summoned to appear before the above Hon'ble court either in person or through an Advocate duly instructed on 30-08-2025 at 10-30 a.m., failing which the matter will be heard and decided exparte.

K.B. NAGARAJA
Advocate, Tirupati

In The Court of The III rd Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 42 / 2023

M/s. Union Bank of India,
Rep.by its **Chief Manager.**
Trunk Road, Branch, Nellore. - Plaintiff
Vs
Bolli Madhu - Defendant

Notice to Defendant

Bolli Bdhu, S/o **Madhu,**
25-8-25, Annapurna Apartments,
A.K. Nagar, Nellore-524002.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే25-9-2025ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

BEFORE THE HONOURABLE DUPUTY REGISTRAR OF CHITS AT TIRUPATI
Arbitration Claim Petition No. 10/2025

Between :
M/s.Kowshitha Chit Funds Private Ltd., Gudur Branch, Rep. by its Foreman, **P.Hari Babu** being authorized person - Disputant
And
1. Gopati Chakradhar & Others - Opponents

Notice

To,
Opp-1. **Gopati Chakradhar,**
S/o **Srinivasulu,**
resident of D.No. 9/122, Main Road, Buja Buja Nellore, Nellore Rural & Mandal, SPSR Nellore District.

Please take Notice that since you are evading to take summons sent through court in the above dispute the Hon'ble Court has ordered publication of the dispute summons through publication. The above call stands posted to **06-09-2025** for your appearance either personally or through an advocate by **10.30 A.M.** failing which you will be set exparte and the matter will be proceeded further.

Hearing Date: 06-09-2025

K. Navakoti, B.com., L.L.B.,
ADVOCATE FOR DISPUTANT, Gudur.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, GUDUR
H.M.O.P.NO. 181 /2024

Udatha Chenchukrishnaiah - Petitioner
Vs
Udatha Sivaranjani - Respondent

Notice to Respondent

Udatha Sivaranjani,
W/o **Chenchu Krishnaiah,**
D/o Late **Venkataramaiah,**
Residing at Gollakandukuru Village,
Nellore Rural, SPSR Nellore District.

పై నెంబరున పిటిషనరు మిమ్మల్ని కాపురమునకు రమ్మని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే04-09-2025ది**కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వనం ప్రసాద్, L.L.M.,
పిటిషనరు తరపు అడ్వకేట్, గూడూరు.

అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 2276/2024
IN
O.S.No: 71/2011

రాయని సుభాషిని ..... పిటిషనర్ / వాది
మరియు
బండారు వెంకటేశ్వర్లు వగైరాలు
..... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

NOTICE

To
R5) షేక్ లతీఫ్ S/o ఇస్మాయిల్
రేబాల గ్రామం, బుచ్చిరెడ్డిపాలెం మండలం,
నెల్లూరు జిల్లా.

వాది పై నంబరు దావాలో చనిపోయిన 4వ ప్రతివాది బండారు పద్మావతికి వారసునిగా నిన్ను ఈ దావాలో 5వ ప్రతివాదిగా చేర్చమని కోరుచూ దాఖలు చేసిన పిటిషను మీనోటీసు నిమిత్తం తేది 03-09-2025కి వేసినారు. కావున నీవు పైకోర్టు ఎదుట ఉదయం 10.30ని.లకు హాజరై నీ అభ్యంతరములు ఉన్నచో తెలపగలవు.లేనియెడల కేసు నీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

వాయిదా తేది: 03-09-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

అద్దంకి ఇట్లు
తేది :25-08-2025 **వెలగపూడి సుబ్రహ్మణ్యం**
పిటిషనరు తరపు న్యాయవాది,
అద్దంకి, బాపట్ల జిల్లా.

స్మార్ట్"గా రేషన్ అక్రమాలకు చెక్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్మార్ట్ రేషన్ కార్డులతో నిత్యావసర వస్తువులు పంపిణీలో అక్రమాలకు చెక్ పడిందని టీడీపీ మండల కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్ పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను తోటపల్లిగూడూరులో మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల పంపణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టిందన్నారు. క్యూర్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డు వల్ల పౌర సరఫరాల వ్యవస్థలో ప్రభుత్వం పారదర్శకత తీసుకు రానుందని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు మన్నెం మధు లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

29 నుంచి వేళాంగణి మాత మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వేళాంగణి మాత మహోత్సవాలు జయప్రదం చేయాలని విచారణ గురువు ఫాదర్ పీ. లూకాస్ రాజు కోరారు. మండలంలోని కోడూరు సముద్ర తీరంలో వెలసిన వేళంగిణి మాత ఆలయలో ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 6 వరకు మహోత్సవాలు జరగను న్నాయి. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పుణ్యక్షేత్ర విచారణ గురువులు ఫాదర్ లూకాస్ రాజు మాట్లాడారు. మహోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

'మండల్'కు నివాళులు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వరి ప్రసాద్ మండల్, బీసీ రిజర్వేషన్లకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య కొనియాడారు. ఆయన మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మండల్ 107వ జయంతిని పురస్కరిం చుకున్న సందర్భంగా తాము ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించినట్లు తెలిపారు. గొప్ప మహోన్నత వ్యక్తులలో మండల్ ఒకరని, ఆయన ఆశయాలు నేటి యువతకు, విద్యార్థులకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన తొలుత విద్యాభ్యాసం అనంతరం, మెజిస్ట్రేట్ గా ఉద్యోగం పొంది సేవ చేశారని గుర్తు చేశారు. నివాళులర్పించిన వారిలో మల్లికార్జున రావు, మనోహర్ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తహాశీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు మంగళవారం వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రజలు వినాయక చవితి పండుగను ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. నిబం ధనలను అతిక్రమించి స్థానిక యువత ఉత్సవాలను నిర్వహించ కూడదని ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

సామర్థ్య పరీక్షలను ప్రయివేటుకు అప్పగింతపై నిరసన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిరసన తెలుపుతున్న ఆటో కార్మికులు

ఇప్పటివరకు వాహనాల సామర్థ్య పరీక్షలను ఆర్‌టిఎ కా ర్యాలయాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ లో పరీక్షలు నిర్వహించే వారని, అయితే ఇప్పుడు ప్రయివేట్ సంస్థల ఆధ్వర్యంలో ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లలో వాహనాల సామర్థ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఆటో కార్మికులు నిరస న వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలం, కప్పలదొరువు గ్రామం వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ టె స్టింగ్ స్టేషన్ మంగళవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ప్రైవేటు యాజమాన్యంతో, ఏ టి ఎస్ నిర్వాహ కులతో ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురేష్, మారుబోయిన రాజా జిల్లా నలుమూలల మండలాల ఆటో నాయకత్వం వారితో మాట్లాడారు. ఇప్పటివరకు వాహనాల సామర్థ్య పరీక్షలను ఆర్టిఏ కార్యాలయాలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పర్యవే క్షణలో పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేసేవార న్నారు. అయితే ఇప్పుడు ప్రభుత్వ కార్యాలయాల్లో కా కుండా ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ టె స్టింగ్ సెంటర్లలో వాహనాల సామర్థ్య పరీక్షలు నిర్వహిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా లలో ఏర్పాటు చేస్తోందని, దీనివలన వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతారని వారు తెలిపారు. పాత పద్ధతుల్లో వాహనాల సామర్థ్య పరీక్షలు ఆర్టిఏ కార్యాలయాల్లో కొ నసాగిస్తే బాగుంటుందని నిరసన వ్యక్తం చేశారు. కా ర్యక్రమంలో నెల్లూరు సిటీ కార్యదర్శి స్వర్ణా బాబురావు, రూరల్ అధ్యక్ష కార్యదర్శులు పెంచలయ్య, లవన్ కుమార్ షానాజ్, రమేష్ కార్యదర్శి కుమార్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

జిల్లాలో గిరిజనులకు ఆధార్ రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి నెల్లూరు సంక్షేమం

గిరిజనుల సంక్షేమం, వారి ఆర్థిక అభివృద్ధి గురించి అభివృద్ధి సంస్థ (యానాదులు) ప్రాజెక్టు అధికారి బి. మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గిరిజనులు 2.5 లక్షల మంది ఉన్నారన్నారు. వారికి ఆధార్ కార్డులు లేకపోవడం వలన ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఇందుకుగాను జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటివరకు 9 వారాల్లో 38 మండలాల గాను 4500 మందికి ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. ఇందులో 1527 మందికి ఆధార్ కార్డులు తయారయ్యాయి అన్నారు. కొంతమంది గిరిజనులకు ఆధార్ కార్డు రిజిస్ట్రేషన్ యుఐడిఎఐ పోర్టల్నందు సాంకేతిక లోపం వలన తిరస్కరించబడ్డాయి అన్నారు. అలా తిరస్కరించబడిన వారికి కొత్తవారికి కూడా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెండో విడత ప్రారంభిస్తామని చెప్పారు. ఈ రెండో విడతలో ప్రతి నియోజకవర్గంలోని ఒక్కొక్క మండలానికి వారం రోజులపాటు ఆధార్ క్యాంప్ నిర్వహిస్తామని చెప్పారు. ఈ ఆధార్ క్యాంపలు సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి మొదలు పెడతామని చెప్పారు. ఈ ఆధార్ క్యాంప్ గురించి గిరిజలకు తెలియజేయ డానికి మండలాల్లో ఉండే తహశీల్దారు, ఎంపీడీఓలను, మున్సిపల్ కమిషనర్‌ను వారి సహాయం తీసుకుంటామని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి తో సంప్రదింపులు జరిపి మండలాల్లోని ఎంఇఒలు, పాఠశాల ప్రధానోపాధ్యాయాలతో కలిసి గిరిజన పిల్లలకు ఆధార్ ఎన్రోల్మెంట్ చేస్తామని చెప్పారు.

మట్టి వినాయక ప్రతిమలను వాడుదాం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మట్టి ప్రతిమలను అందజేస్తున్న దృశ్యం

తోటపల్లిగూడూరు మండలం సౌత్ ఆములూరు ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు వినాయక చవితి పం డుగ వేడుకను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం ఈఓ -2, డి. జయ రామ నాయుడు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ బంక మట్టి వినాయక ప్రతిమలతోనే పూజ చేయడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్. వరప్రసాద్ వినాయక పూజను నిర్వహించి పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు షేక్ అహ్మద్ భాష ఆధ్వ ర్యంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నెల్లూరు క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తాత వెంకట కిషోర్ కుమార్, వారి కమిటీ సభ్యులు లయన్స్ క్లబ్ వారి సహాయంతో పాఠశాలలో విద్యార్థులకు బంక మట్టి వినాయక ప్రతిమలను అందజేసి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. బంక మట్టితో కాకుండా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను చెరువులలో కుంటలలో నిమజ్జనం చేయడం వలన నీరు కలుషితమై అందులోని చేపలు ఇతర జలచ రాలు మత్యువాత పడడం మరియు పర్యా వరణాన్ని దెబ్బతీయడం జరుగుతుందని అహ్మద్ బాషా చెప్పారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలు నీటిలో త్వరగా కరగకుండా తద్వారా మానవులకు కూడా ప్రమాదమని తెలియజేశారు. ఈ సందర్భంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తాత వెంకట కిషోర్ కుమార్ కు మరియు లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు బంక మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె .హెప్సీ విద్యుల్లత, కె. సునీత పాఠశాల కమిటీ చైర్మన్ ఆర్. సువార్త, వైస్ చైర్మన్ వి. గిరిజకుమారి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-వింజమూరు:ండల పరిధిలోని వింజమూరు, బుక్కాపురం, చంద్రపాడు గ్రామాలలో రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ స్మార్ట్ కార్డులు గతం కంటే ఇప్పుడు చాలా అనుకూలంగా ఉంటాయని దీనివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని టిడిపి నాయకులు తెలియజేశారు వింజమూర్లోని ఎర్రబాలపాలెం, కొత్తూరు గ్రామాలలో మండల పరిధిలోని బుక్కాపురం చంద్రపాడు గ్రామాలలో ఈకార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పి.మాల్యాద్రి నాయుడు, దొరస్వామి నాయుడు పాల్గొన్నారు.

డిఎస్‌సిలో సత్తా చాటిన బుచ్చివాసి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన కంభంపాటి లక్ష్మి ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ కౌన్సెలింగ్ లు రెండు ఉద్యోగాలు సాధించి సత్తా చాటారు.

ప్రస్తుతం ఆమె కొడవలూరు మండలం, గండవరం గ్రామంలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్నారు. అటు సింగర్ కూడా అనేక కార్యక్రమాలలో రాణిస్తూ సత్తా చాటుకుంటున్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో తెలుగు స్కూల్ అసిస్టెంట్ లో 76.69 మార్కులతో జిల్లా 17వ ర్యాంకు, టి జి టి తెలుగులో 75.33 మార్కులతో మూడు జిల్లాల్లో జోన్లో 21వ ర్యాంకు తెచ్చుకొని రెండు ఉద్యోగాలను సాధించారు. ఎటువంటి కోచింగ్ లేకుండా ఇంటి వద్దనే ఉద్యోగం చేసుకుంటూ చదువుకుంటూ అటు గహిణిగా ఇంటి బాధ్యతలను నిర్వహిస్తూ ఆమె ఘనవిజయాన్ని సాధించడంతో తోటి ఉద్యోగస్తులు, బంధువులు, శ్రేయోభిలాషులు ఆమెకు అభినందనలు తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగా డీఎస్సీలో తాను ఊహించని రీతిలో ఘనవిజయాన్ని సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎటువంటి కోచింగ్ తీసుకోకుండానే ఇంటి వద్ద ఉంటూ తాను చదివి రెండు ఉద్యోగాలను సాధించానని తెలిపారు.

మాట్లాడుతున్న ఏఎస్ పిజి రవీందర్ నాథ్

పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-కొడవలూరు

మండలంలోని నార్త్ రాజుపాలెం హైస్కూల్ ను మోడల్ ప్రైమరీ, భవిత సెంటర్ ను ఏఎస్ పిజి రవీందర్ నాథ్ మంగళవారం సందర్శించారు. ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న అసైన్మెంట్ బుక్‌ను పరిశీలించారు. హెచ్ఎంఎస్ రామకృష్ణను ఆయన అభినందించారు. చాలా చక్కగా అసైన్మెంట్ బుక్స్ పిల్లల చేత రాయించి కరెక్షన్ చేయడం బాగున్నాయని ప్రశంసించారు. ఆయన వెంట ఎంఇఒ వసంతకుమారి ఉన్నారు.

బీసీ భవన్ నిర్మాణం పునఃప్రారంభించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

స్థానిక కొండాయపాలెం గేట్ కూడలి ప్రాంతంలో నిలిచిపోయిన, బీసీ భవన్ నిర్మాణం పునఃప్రారంభిం చాలని, సామాజికవేత్త, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో బీసీ భవన్ నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోవడం ఏమిటని ప్రశ్నించారు. బీసీ భవన్ నిర్మాణం పూర్తయితే, ఎంతో మంది బిసి పేద విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉపయోగపడుతుందని తెలిపారు.

గతంలో ఏపీ హైకోర్టు రాష్ట్రంలో ఉన్న బీసీ సంక్షేమ హాస్టల్స్ లోని వసతులపై అగ్రహం వ్యక్తం చేసినట్లు గుర్తు చేశారు.జిల్లాలోని బీసీ బాల, బాలికల సంక్షేమ హాస్టల్స్ ను అధికారులు, తనిఖీలు చేపట్టి అపరిశుభ్రత పై తగు చర్యలు తీసుకోవాలని కోరారని గుర్తు చేశారు. బీసీ సంక్షేమ వసతిగృహాల్లోని విద్యార్థులకు స్టడీ అవర్స్ ఏర్పాటు చేసి, మత్తు పదార్థాలు, బెట్టింగ్ వంటి అంశాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమస్యల పై జిల్లా జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్‌కు వినతి పత్రం అందజేశారు.